రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## సమన్వయంతో పనిచేస్తే స్థానికంగా గెలుపు మనదే

-యాలాల మాజీ ఎంపిపి తొట్లపల్లి బాలేశ్వర్‌గుప్తా

**యాలాల ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో పిలుపుమేరకు బుధవారం యాలాల మండల కేంద్రంలో బిజెపి క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు శివరాజు, మాజీ ఎంపిపి తొట్లపల్లి బాలేశ్వర్‌గుప్తాలు పాల్గొన్నారు. ఈసందర్భంగా బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాలు మొదలుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ శతజయంతి వేడుకలు నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన పెద్దయెత్తున నిర్వహించి జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానికసంస్థల ఎన్నికలనేపథ్యంలో నాయకులు కార్యకర్తలు గట్టిగాపనిచేసే స్థానికంగా కమలంవికసించేలా కృషి చేయాలని బాలేశ్వర్‌కోరారు. కార్యక్రమంలో సభ్యత్వకులు ఆకుల శివకుమార్, గిరిజనమోర్చా జిల్లాప్రధానకార్యదర్శి రామ్యానాయక్, నాయకులు ప్యాట నారాయణరెడ్డి, రమేషగౌడు, శంకర్‌రెడ్డి, బుజాలప్ప, వెంకటేశం, రాజేందర్‌రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళుండీ చూడలేని కబోదులు మీరు

-కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి తుపాకుల శేఖర్

**షాద్‌నగర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ఉల్టాచోర్ కొత్వాల్‌డాట అన్నట్లు భారతీయజనతాపార్టీ నాయకులు తప్పులుచేసి వాటినిసమర్థించుకునే ప్రయత్నంచేయడం సిగ్గుచేటని కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎంపిటిసి తుపాకుల శేఖర్ విమర్శించారు. కొంతమంది బిజెపినాయకులు అతితెలివితో ఆలోచిస్తున్నారని మండి పడ్డారు. గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలుపెంచిన కేంద్రం దానిని సమర్థించుకునేందుకు క్షేత్రస్థాయిలో కార్యకర్తలను ఎదురుదాడికి దింపుతుండడం సిగ్గుచేటన్నారు. గ్యాస్‌సిలిండర్‌పై రూ.500కు సంబంధించి రూ. 316.76 పైసలు సబ్సిడీ అకౌంట్‌లో పడుతుందని, దానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని, ఇవేమీ చూసుకోకుండా బిజెపినాయకులు కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తుండడం సిగ్గుచేటన్నారు. కళ్లుండీచూడలేని కబోదులుగా బిజెపినాయకులు అనిపిస్తున్నారు. అప్రమానం ఏదో ఒకప్రకటనతో మీడియాలో చలామణి అయ్యేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని, లేకపోతే తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు వెంటనే తగ్గించాలి

-సిపిఎం నాయకుల డిమాండ్



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

**దుద్యాల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
పెంచిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరల ు వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. వంటగ్యాస్ ధరల ు పెంచి సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపడం ఎంతవరకు సబబు అని కేంద్రప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉజ్వల సిలిండర్ల పైన కూడా 50 రూపాయలు పెంచడాన్ని పేదలందరూ తీవ్రంగా ఖండిస్తున్నారని, ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటాయి అని మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్లు గ్యాస్ ధరలు పెంచారని అన్నారు. చమురుధరలు కనిష్ఠస్థాయిలో ఉన్నా కూడా పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచడం మోడీ ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం అని అన్నారు. వెంటనే కేంద్రప్రభుత్వం పెంచిన సిలిండర్ రేట్లు పెట్రోల్ డీజిల్ రేట్ల ు రాష్ట్ర ప్రభుత్వం కూడా పెంచకుండా చూడాలి అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య, సిపిఎంపార్టీ నాయకులు మల్లయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, రాములమ్మ, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పోలీసుల తనిఖీలు



బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న డాగ్ స్క్వాడ్, పోలీసు అధికారులు

**వికారాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం జిల్లా బిడి టీం, డాగ్ స్క్వాడ్ అధికారులు వికారాబాద్ పట్టణంలోని ముఖ్య ప్రాంతాలైన రైల్వేస్టేషన్, బస్‌స్టాండ్, మార్కెట్లలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, ఈతనిఖీల ప్రధాన ఉద్దేశ్యం ప్రజలభద్రతను కాపాడడం, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల గుర్తింపు, నేరచర్యలకు అడ్డుకట్ట వేయడం, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం అని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల అక్రమరవాణా ను అడ్డుకోవడం కూడా ఈతనిఖీల ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు.

## వీధినాటకాలను ప్రోత్సహించడం ఎంతో అవసరం

-కళాకారులకు నావంతు సహాయసహకారాలు అందిస్తా

-ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



కళాకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
కనుమరుగవుతున్న నేటి తరుణంలో వీధినాటకాలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో ప్రదర్శించబడుతున్న నల్లపోచమ్మ వీధినాటకం ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాకారులలో దాగియున్న నైపుణ్యం వెలికితీసేందుకు వీధినాటకాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. వీధి నాటకాలు ప్రదర్శించడం వల్ల స్నేహపూరితమైన వాతవరణంతోపాటు భక్తిభావన పెంపొందేందుకు ఎంతో ఆస్కారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధారాసింగ్, కోటపల్లి మార్కెట్‌కమిటీ చైర్మెన్ అంజయ్య, వైస్‌చైర్మెన్ ఎస్. నారాయన్‌రెడ్డి, గోపాలక్రిష్ణ ఆలయకమిటీ చైర్మెన్ ముదిని రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పరి మల్లేశం,మధుసుధన్‌రెడ్డి, కోహీర్ రవిశంకర్, రాధక్రిష్ణరెడ్డి, డివై.నర్సిములు, జనగాం విజయకుమార్, కోటపల్లి బందెన్న, యువనాయకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, హర్ష వర్ధన్‌రెడ్డి, మైపూస్, పీటర్ యాదప్ప, రాజవర్ధన్‌రెడ్డి, నాటకోపాధ్యాయులు ఎస్.రాములు, కళా కారులు బల్ల పెంటప్ప, గొబ్బురు రాములు, గొబ్బురు వెంకటయ్య, యాసని లాలప్ప, మోత్కుపల్లి దస్థప్ప. విష్ణు, గొబ్బురు రాము, సాకలి దస్థప్ప, బన్నూరు లింగప్ప, గొబ్బురు బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు అందక పారిశుధ్య కార్మికుల భిక్షాటన

-నాలుగు నెలల నుంచి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు



పారిశుధ్యకార్మికుల భిక్షాటన

**శామీర్‌పేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
జగ్గంగూడ గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు గత నాలుగునెలల నుంచి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఏర్పడు తున్నందున నిరసన తెలుపుతూ గ్రామంలోని షాపులవద్ద భిక్షాటనచేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం లోని జగ్గంగూడగ్రామ పంచాయతీ కార్యాలయంవద్ద వారు నిరసనలు తెలియజేసి గ్రామంలోని షాపుల వద్ద భిక్షాటన చేశారు. ప్రభుత్వం, గ్రామపంచాయతీల సంబంధిత అధికారులు పట్టించుకోకపోవటంతో పంచాయతీ కార్మికులు భిక్షాటనకు దిగి నిరసనలకు దిగటం జరుగుతుందని వారు వాపోయారు. పంచాయతీ కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో పస్తులు ఉంటున్నట్లు గత నాలుగునెలలనుంచి వేతనాల అందటంలేదని, జీవనప్రమాణాలు దెబ్బతింటున్నట్లు వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఇకనైనా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులు స్పందించి గ్రామపంచాయతీ వర్కర్స్‌కు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వటానికి తగుచర్యలు తీసుకోవాలని వారు కోరారు. సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు కూడా స్పందించి వేతనాలు ఇప్పించటానికి చర్యలు తీసుకోవాలని, ఆదుకోవాలని కోరారు.

## రైతుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలి

-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ
-రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ, రైతుభరోసా అమలుకై డిమాండ్
-మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద తెలంగాణరాష్ట్ర రైతుసంఘం ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఎఐకెఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా రైతుసంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. జిల్లా అధ్యక్షులు డి.జంగయ్య అధ్వర్యంలో ధర్నానిర్వహించారు. ఈసందర్భంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, 2లక్షల లోపు, ఆపైన ఉన్నవారికి కూడా రైతు రుణమాఫీని రైతులందరికీ ఇవ్వాలన్నారు. రైతు భరోసాను కూడా రైతులకు వెంటనే విడుదల చేయాలని ఆమె డిమండ్‌చేశారు. కేంద్రప్రభుత్వం వ్యవసాయానికి పెట్టుబడిని రూ.6వేలనుంచి రూ.18 వేలకు పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన విధంగా వెంటనే అమలు చేయాలని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రప్రభుత్వం పంటలబీమాపథకాన్ని ఏర్పాటుచేసి అమలుచేయాలన్నారు. పంటలుపండిస్తున్న ప్రతిరైతుకు రైతు భరోసా సహాయం అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు బీమా పథకాన్ని అమలుచేయాలని అన్నారు. మిర్చికి క్వింటాలుకు రూ.25వేలు, పసుపుకు రూ.20వేల ధర చెల్లించాలన్నారు. వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే అమలు చేయాలన్నారు. ప్రధానమంత్రి రాతపూర్వకంగా తెలియజేసిన పంటలకు కనీస మద్దతుధర చెల్లించాలన్నారు. జాతీయవ్యవసాయ మార్కెట్‌విధానం ముసాయిదాను ఉపసంహరించుకోవాలని పిఎం కిసాన్ సమ్మాన్ నిధి 18వేల రూపాయలకు పెంచాలని పశ్యపద్మ డిమాండ్‌చేశారు.మేడ్చల్‌జిల్లా అంతాయిపల్లి రైతులకు సర్వేనెంబరు 87లో 52ఎకరాల 20గుంటలభూమి మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయం కోసం రైతులు వ్యవసాయంచేసుకుంటున్నభూములను తీసుకున్నారని, రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, శామీర్‌పేటలోనూ సర్వేనెంబరు 1284లోనూ రైతులకు పట్టాదారు పాసుబుక్స్ ఇవ్వాలని,కీసరమండలంచీర్యాలలో బాధితరైతులు ఎన్.కృష్ణ, ఎన్.వెంకటేశలకు ధరణి భూభారతిలోని సమస్యలను పరిష్కరించి పాసుబుక్స్ ఇవ్వాలని కోరారు. కేశ్వాపూర్ రిజర్వాయర్‌లో సర్వేనెంబరు 104/బి, 105/బిలలో కాలువల కోసం భూములుకోల్పోయిన రైతులకు నష్టపరిహారంచెల్లించాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈధర్నా తరువాత జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి ఆమెతోపాటు జిల్లానాయకులు, రైతుప్రతినిధులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రైతుసమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని వారుపేర్కొన్నారు. ఈధర్నాలో మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సంధ్య, కోశాధికారి డిజి నరేంద్రప్రసాద్, జిల్లా రైతుసంఘం అధ్యక్షులు డి. జంగయ్య, జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహ్మా, రైతునాయకులు ఏ.బాపురాజు, ఎన్.వెంకటేశ, డిహెచ్‌పిఎస్‌రాష్ట్రనాయకులుసహదేవ్,చీర్ల దర్శన్, చీర్ల కౌసల్యా, చీల పద్మ, ఎన్.కమలమ్మ, రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన రైతుసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, జిల్లా కార్యదర్శి, ప్రతినిధులు దృశ్యం

## బిసి స్మశానవాటిక అభివృద్ధికి రూ.10 లక్షలు

-ప్రొసీడింగ్ అందజేసిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని సన్మానిస్తున్న బిసిసంఘం నాయకులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
బిసి స్మశానవాటిక అభివృద్ధికి రూ.10లక్షలు ప్రొసీడింగ్‌ను తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని బిసిసంఘం నాయకులు సన్మానించారు. పూర్తి అభివృద్ధికి మరిన్నినిధులు కేటాయించాలని బిసిసంఘం నాయకులు రాజ్‌కుమార్ విజ్ఞప్తి చేయగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పంధించారు. సహకరించిన నాయకులు ప్రభాకర్‌గౌడ్ కాంగ్రెస్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బంటు మల్లప్ప, బిసిసంఘం జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, బిసి యాలాలమండల అధ్యక్షులు లక్ష్మణచారి, బిసి మహిళాసంఘం అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల విజయలక్ష్మి, కార్యదర్శి లక్ష్మీనరసమ్మ, సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్, బిసి యువనాయకులు రాము ముదిరాజ్, మంతటి రాజు, గిర్జాపురం రమేష్ అశోక్, పరమేష్ పందు గౌడ్, దుబాయ్ వెంకట్, నవీన్ రాజు, నాయి మల్లేష్ జగన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నాల్‌లో సమస్యలను పరిష్కరించాలంటూ ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం

-వీధిదీపాలు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై బిజెపి నాయకుల వినతిపత్రం



మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేసిన జిల్లా బిజెపి అధ్యక్షులు, పొన్నాల్ గ్రామ బిజెపి నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
పొన్నాల్ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మండల, ఆగ్రామనాయకులుకలిసి వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం శామీర్‌పేటమండలంలోని పొన్నాల్‌గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించటానికి నిధులు కేటాయించాలని కోరుతూ పొన్నాల్ గ్రామ ప్రజల తరపున బిజెపినాయకులు, పలువురు ఎంపి ఈటల రాజేందర్‌ను ఆయన నివాసంలోకలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పొన్నాల్‌గ్రామంలో వీధిదీపాలు లేవని, గ్రామంలో డ్రైనేజీ మురికికాలువల సమస్య ఉందని, రోడ్లు కూడా కాలనీల్లో అధ్వాన్నంగా ఉన్నాయని నిధులు కేటాయించి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించటానికి, అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రాయి శ్రీకాంత్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు కె.యాదగిరి, యువమోర్చ అధ్యక్షులు శరత్‌కుమార్, పొన్నాల్ శక్తికేంద్రం ఇంచార్జి కావలి రాహుల్‌ముదిరాజ్ బూత్‌ల అధ్యక్షులు కావలి బాలేశ్, దేవుని రాము, సీనియర్ నాయకులు మురళీగౌడ్, మహేందర్, కిరణ్‌గౌడ్, జాప సాయి, కిరణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### అలియాబాద్ గ్రామాన్ని సందర్శించిన ఎంపి ఈటల రాజేందర్...

అలియాబాద్ గ్రామాన్ని బుధవారం ఉదయం మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ సందర్శించారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామాన్ని సందర్శించి ఆయన రాజరాజేశ్వరి పూజాసామాగ్రి షాపును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ ఎంపిపి బి. చంద్రశేఖర్‌యాదవ్, జిల్లా బిజెపి నాయకులు,మాజీ వైస్‌ఎంపిపి వంగరి హృదయ్‌కుమార్, పలువురు బిజెపి నాయకులు ఎ.శ్రీనివాస్, నిరంజన్, వివేక్ పలువురు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకంతో పేదలకు లబ్ధి

-సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
పేద, ధనిక అని తేడాలేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామంలో లబ్దిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈపథకం దేశంలో ఎక్కడా లేనివిధంగా మనరాష్ట్రంలో మొదటిసారిగా ప్రారంభించారన్నారు. పేద,ధనిక అనేభేదాలు లేకుండా అందరికీ ఒకేరకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా ఎస్సీ సబ్‌ప్లాన్‌లో భాగంగా సిఆర్‌ఆర్ నిధుల ద్వారా మంజూరైన రూ.10లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్‌గౌడ్, సూర్యప్రకాష్, రేకల శ్రీనివాస్, అక్కిగారి అనంతరం,బాబా,జమాల్‌పూర్‌రాజు,యాదయ్య,రఘురాం,సర్దార్,హాజీ,అక్బర్,ప్రసాద్, రాజేందర్‌రెడ్డి,తుపాకుల శేఖర్,నవీన్ పాల్గొన్నారు.



సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## ప్రజలకు అందుబాటులో ఉండటమే అధికారుల బాధ్యత

-ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి




సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
ప్రజలకు అందుబాటులో ఉండటమే అధికారుల బాధ్యత అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్‌పరిధిలోగల 36వార్డులకు సంబంధించిన మున్సిపల్ వార్డు ఆఫీసర్లతో, మున్సిపల్ పరిధిలో గల వివిధ శాఖల అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. వార్డులవారీగా పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు ఏవిధంగా పనిచేస్తున్నారని వార్డు ఆఫీసర్లద్వారా తెలుసుకున్నారు. వార్డుల్లో గల పలు సమస్యల ు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన వార్డు ఆఫీసర్లు చెత్త సేకరణ, త్రాగునీరు, విద్యుత్ సరఫరాపై ఆరా తీసారు. పాతతాండూరు, గ్రీన్‌సిటీ, అయ్యప్పనగర్, మాణిక్ నగర్, ప్రాంతాల్లో డ్రైనేజీవ్యవస్థపై చర్చించారు. వార్డునెంబర్ 20,21,23లో త్రాగునీటి సమస్య, డ్రైనేజీవ్యవస్థకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్‌కు సూచించారు. ఎస్‌డిఎఫ్ నిధులు టౌన్‌కు కేటాయించడం జరిగిందని, ఈ నిధులన్నీ డ్రైనేజీ నిర్మాణానికి ఉపయోగించాలని అధికారులకు సూచించారు. కాలేజ్‌గ్రౌండ్స్ మిషన్‌భగీరథ వాటర్ ట్యాంక్‌లో ఓవర్‌ఫ్లోవల్ల నీరు వృథా అవుతుందని ఎమ్మెల్యే దృష్టికి నాయకులు తీసుకువచ్చారు. ఎమ్మెల్యే వార్డు ఆఫీసర్లతో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు విధిగా వార్డుల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. సమావేశంలో మున్సిపల్ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్‌ఓఎఫ్‌ఆర్ భూముల హద్దులు నిర్ధారించడానికి సహకరించాలి

-డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్

**ధారూరు, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
ఆర్ఓఎఫ్ఆర్ భూముల హద్దుల ు నిర్ధారించడానికి సహకరించాలని జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ కోరారు. బుధవారం యాలాల్ మండలం సంగాయపల్లి గ్రామానికి చెందిన రైతులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూములసర్వే కు సహ కరించి కొత్తగా అడవిభూమిలో సాగుచేసేలా చర్యలు చేపడుతున్నామని అందుకు అందరూ సహకరించాలని చెప్పారు. ఆయనతోపాటు ఫారెస్ట్ రేంజ్ అధికారి రాజేందర్, సెక్షన్ ఆఫీసర్ శంకర్ కనకరాజు, రైతులు మీట్యు నాయక్, నారాయణ, సూక్య, మోహన్ పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న డిఎఫ్ఓ జ్ఞానేశ్వర్

## సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పిట్టల రజిత

**షాద్‌నగర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
కేంద్రంలో మోడీ ప్రధానిగా పగ్గాలు చేపట్టినప్పటినుండి వంటగ్యాస్ సిలిందర్ ధరలు భారీగా పెరిగాయని, సామాన్యుల నడ్డి విరిచేవిధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తుమ్మలపల్లి మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పిట్టల రజిత వెంకటయ్య విమర్శించారు. బుధవారం ఆమె విడుదలచేసిన ప్రకటనలో పేర్కొంటూ 2014లో రూ.399గా ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధర తాజాపెంపుతో రూ.920కి చేరిందని, అంటే పదకొండేళ్లలో గ్యాస్ ధరలు ఏకంగా 130.57 శాతం పెరిగాయని, అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడిచమురు ధర నాలుగేండ్ల కనిష్ఠానికి చేరినప్పటికీ, దేశీయంగా ఇంధనధరలను మాత్రం కేంద్రంలోని ఎన్డీయే సర్కారు సవరించకపోగా గ్యాస్‌ధరలను పెంచిందని విమర్శించారు. దీంతో కేంద్రసర్కారు వైఖరిపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, రాబోయే కాలంలో మహిళలు తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం..

-రూ6 లక్షల ఆస్తి నష్టం

**బొంరాస్‌పేట్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:**
షార్ట్‌సర్క్యూట్‌తో కూలర్ దగ్ధమై అగ్నిప్రమాదం సంభవించి రూ.6లక్షలు ఆస్తి నష్టంజరిగిన ప్రమాదఘటన తుంకిమెట్లగ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సఫీయా బేగం వేసవితాపం తట్టుకోలేక బుధవారం మధ్యాహ్నం తన ఇంట్లో కూలర్ పెట్టుకుంది. మధ్యాహ్నం 3గంటలకు షార్ట్‌సర్క్యూట్‌తో కూలర్‌లో మంటలు చెలరేగి ఇల్లంతా వ్యాపించాయి. భయాందోళనలకు గురైన బాధిత కుటుంబ సభ్యులు హాహాకారాలుచేస్తూ బయటకు పరుగులుపెట్టారు. దీంతో ప్రాథమికంగా ఇరుగుపొరుగువారు ఘటనాస్థలానికి చేరుకుని మంటల ు అదుపుచేసే ప్రయత్నం చేశారు. కొడంగల్‌లోని అగ్నిమాపకసిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన ప్రమాదస్థలానికిచేరుకుని వారు అతికష్టంపైన మంటల ు అదుపులోకి తెచ్చారు. జరిగిన అగ్నిప్రమాదంలో కూలర్ ఉన్నగది పూర్తిగా తగులబడగా మరో రెండుగదులు పాక్షికంగా దెబ్బతిన్నాయి. రూ.3లక్షల నగదు, 3తులాల బంగారంతోపాటు విలువైన వస్తువులు అగ్నికి ఆహుతికాగా బాధిత కుటుంబం భోరున విలపించింది. దాదాపు 6లక్షల వరకు ఆస్తినష్టం సంభవించిందని పేదవారైన తమ ను అన్నివిధాలా ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తిచేశారు. వేసవికాలం కావడంతో తరచు అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందనీ, అందుకు అందరూ అప్రమత్తంగా ఉంటూ ఆస్తి, ప్రాణనష్టాలు జరుగకుండా కాపాడుకోవాలని అగ్నిమాపక సిబ్బంది మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

